REGD. NO. 40 A
విడిప్రతి 0-2-0
16-12-55 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 27 ⁑ మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ⁑ సంచిక 50

# గుంటూరు కాంగ్రెస్ రాజకీయ మహాసభలు

## ఏకవర్గ ప్రదర్శనమని అభిప్రాయం : విశాలాంధ్ర - ప్రధాని ప్రకటన



అధ్యక్షత వహించిన
శ్రీ నీలం సంజీవరెడ్డి

గుంటూరు రాజకీయ మహాసభలు ఏకవర్గ ప్రాబల్యంగా వున్నట్లు కనబడుతుంది. సంజీవరెడ్డిగారి మహాసభాధ్యక్షత; ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణరాజుగారి జండాప్రతిష్ఠాపన; ప్రధాన కార్యదర్శి బ్రహ్మానందరెడ్డిగారి ఆహ్వానసంఘాధ్యక్షత ... యీవిధంగా వరుసగా అన్నీకూడా. తక్కినవర్గంవారు కలికానికికూడా కనపడలేదు. అందువల్లనే, రాజకీయ మహాసభలు ఎలా వున్నాయని ఒక జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిని ప్రశ్నిస్తే 'సంజీవరెడ్డి ప్రదర్శనం చూచి వచ్చాం' అన్నాడు. అతను ఆ వర్గానికి వ్యతిరేకుడుగాడు. కాని ప్రేక్షకులదృష్టికి ఆ వాతావరణం అలా కనుపించింది—అంతే!

★

అసలు మహాసభ అధ్యక్షతకు సంజీవరెడ్డిగారిపేరును, ఒక నిర్ణీత ఏర్పాటు ప్రకారం, జిల్లా కాంగ్రెసు సంఘాలు వరుసగా సూచించడంలోనే ఏదో అసహజతతోచింది. ప్రదేశ్ కాంగ్రెసుఅధ్యక్షుడువున్నాడు; ముఖ్యమంత్రి వున్నాడు; వృద్ధనాయకుడు ప్రకాశం పం

—తరువ 5 పేజీలో

మంత్రి ప్రకటనలో ఏమాత్రం 'తొ తు కు' లేదు. అధిష్ఠానవర్గమంతా విశాలాంధ్రకు సుముఖంగావున్నది కాబట్టి కాంగ్రెస్ పార్టీ, పార్లమెంటు నిర్ణయాలు దానికి అనుగుణంగా వుండగలవేగాని, ప్రతికూలంగా వుండడానికి లేదు. కాబట్టి విశాలాంధ్ర మున్ముందుకి ఖాయమని నమ్మవచ్చు.

★

## ఆంధ్ర భావ తరంగాలు

"గుంటూరులో యీ సభ చక్కగా జరిగింది." అన్నారు, 20 వ ఆంధ్రరాజకీయ మహాసభకు అధ్యక్షతవహించిన శ్రీ నీలం సంజీవరెడ్డిగారు. 'చక్కగా' ఏమిటి-బ్రహ్మాండంగా జరిగాయనవలసివుంటుంది. భారత ప్రజలకు పరమపూజ్యుడైన నెహ్రూజీ స్వయంగా పాల్గొంటున్నపుడు, విజయవంతంగా జరిగాయని చెప్పవలసినఅవసరమే వుండదు. రెండులక్షలమంది ప్రజలు, శిల్ప

వర్గాన్ని మేము బలవంతం చేయబోవడం లేదు. ఇరువురూకలసి అంగీకారానికిరావడం మాకు సంతోషాన్ని కల్గిస్తుంది. పార్లమెంటుది తుదినిర్ణయం. అది త్వరలో జరుగబోతున్నది. ఆ నిర్ణయానికి అందరూ కట్టుబడవలసి వుంటుంది" అని ప్రధాని తెలిపినారు. అంటే కాంగ్రెసువర్గం విశాలాంధ్రనుసిఫారసుచేసింద నేది అధికారయుతంగా స్పష్టమైనమాట, తానుకూడా తక్షణ విశాలాంధ్రనే కోరుతు



ఆంధ్రరాజకీయ మహాసభలను ప్రారంభించిన
ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ

కళావైభవం వుట్టిపడేదృశ్యాలతో శోభించిన ఆంధ్రరత్ననగరం, అన్నిటికి మించి పండిట్జీ దర్శనం......యివి సభల ప్రత్యేకతలు.

సభలను ప్రారంభించిన శ్రీ జవహర్లాల్ నెహ్రూ విశాలాంధ్రకనుకూలం స్పష్టంచేసినారు. "అధిక సంఖ్యాకులు విశాలాంధ్ర కోరుతున్నారని గుర్తించాము. కనుక మేము విశాలాంధ్ర ఏర్పడాలని కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానించింది. ఈ విషయంలో ఏ ఒక

న్నానని పండిట్జీయే స్వయంగా చెప్పారు. ఇక 'ఎవరినీ బలవంతంచేయబోము' అనే మాట విశాలాంధ్ర వాదాన్ని బలహీనంచేస్తుందనే వాదంలో అర్థంలేదు. పార్లమెంటు నిర్ణేతకనుక, చర్చించనున్నది. కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఒకనిర్ణయం తీసుకోవలసివుంది. అలాంటప్పుడు బాధ్యతగల ప్రధాన మంత్రినుండి, కాంగ్రెస్ పార్టీ నాయకునినుండి, యింతకంటే ఎక్కువగా ఆశించడం పొరపాటు. ప్రధాన

కవిరాజ్ యస్. యస్. సేన్‌గారి
**కొన్ని ప్రసిద్ధౌషధములు**

1. కస్తూరి కల్ప రసాయనః
ఆగిపోయ్యే గుండెను, పడిపోతుండే నాడిని, ఉద్రేకపరచి హృదయమునకు బలమును చేకూర్చు, భయంకర పరిస్థితులనుండి కాపాడగల శక్తివంతమైన ఔషధము. ఒక సీసా యెప్పుడూ చేతవుంచుకోండి.

2. అమృతవల్లి కషాయముః
చర్మవ్యాధులవల్లకాని లేక యితర కారణాలవల్లకాని రక్తము చెడిపోయినా, క్షీణించినా శుభ్రపరచి అభివృద్ధి చేయుటకు గొప్ప టానిక్కు.

3. బృహత అమృతవల్లి కషాయము.
విషమువలన నెత్తురు చెడినా, రసమందులవలనగాని లేక ఏ విధమైన కురుపులున్నా దీర్ఘవ్యాధులను నిర్మూలించి రక్తమును శుభ్రముచేయుటలో అన్నిటిని మించినది.

4. ప్రసూతారిష్ట
గర్భిణులు, బాలింతలు మున్నగు సున్నితమైన ఆరోగ్యమును కలిగిన స్త్రీలకు బలమును చేకూర్చేందుకు యెన్నో మూలికలతో తయారుచేయబడిన టానిక్కు.

5. దశమూలారిష్ట
నరముల పోటికి ఉత్తమ ఔషధము. నరముల బలహీనత, వ్యసనభావము, నిస్సత్తువ, నిరుత్సాహము, మెదడు అలసటను పోగొట్టును.

6. వాసకారిష్ట
జలుబుకు, పాతుదగ్గులకు, ఊపిరితిత్తులకు సంబంధించిన సూక్ష్మమైన అన్ని ఛెమ్మ వ్యాధులకు పేరొందినది.

**కవిరాజ్ యస్. యస్. సేన్ అండ్ కంపెనీ లిమిటెడ్**
18/1 & 19, లోయర్ చిత్పూర్‌రోడ్డు - కలకత్తా-1

ఆంధ్రకు హోల్ డిస్ట్రిబ్యూటర్లు: సి. ఆర్. గోపాల్ బ్రదర్సు, ట్రంకురోడ్డు—నెల్లూరు.

# లఘు విమర్శలు

★ భారత స్వాతంత్ర్య ప్రదాత క్లెమెంట్ అట్లీ
★ నేతాజీ క్విస్లింగని నీచాతినీచమైన ఆరోపణ
★ గోవా విషయంలో అమెరికా అమిత్రత్వధోరణి!
★ క్రుశ్చేవ్ ప్రకటనకు అంత వులికిపాటెందుకు?
★ పార్లమెంటులో విమర్శకుసమయంయిదేనా?

## క్లెమెంట్ అట్లీ

ఎంత మున్నిలంగా ప్రవేశించాడో అట్లానే, బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు, నిత్యనైమిత్తిక రాజకీయాలనుండి విరమించడం జరిగింది. ఈ తరంలో బ్రిటన్ కామన్ వెల్తుల జీవితంలో అత్యంత ప్రధాన విషయాలపై నిర్ణయాలు తీసుకున్న వ్యక్తి బహుశా అట్లీ ఒక్కరేనని అంగీకరించకతప్పదు. బ్రిటన్‌లో శ్రేయోరాజ్య నిర్మాతకూడా ఆయనే. ఇండియాకు ఆయన స్వాతంత్ర్య ప్రదానంచేయడం సాహసోపేతమైనవిషయం. రాజకీయాలలో బాల్డ్విన్, లాయడ్ జార్జి, చర్చిల్ లస్థాయికి ఆయన చేరకపోవచ్చుకాని ఆయన నిరాడంబరవ్యక్తి. ఆంగ్లసంస్కృతికి ఆయన ఒకగొప్ప తార్కాణం. సుగుణవంతుడు, దూరదృష్టిగల సాహసోపేతమైన రాజకీయ విదురుడు మిస్టర్ అట్లీ. పార్లమెంటరీ లేబర్‌పార్టీ నాయకత్వాన్నుండి విరమించిన అట్లీకి మా అభివాదములు.

## బోస్ క్విస్లింగా?

నేతాజీ సుభాస్‌బోస్‌ను క్విస్లింగుగా పోలుస్తూ లండన్ టైమ్సు చేసిన నీచాతినీచమైన ఆరోపణ, భారతప్రజల హృదయాలకు ములుకులవంటిది. బోస్ కార్యకలాపాలు బ్రిటిష్ ప్రభుత్వానికి బాధాకరంగా పరిణమించి యుండవచ్చు. అంతమాత్రాన బోస్ దేశద్రోహియా? వాస్తవంలో బోస్ విన్యాసం చేసిన ఆజాద్ సర్కార్, తదనంతరం 1946 లో ఢిల్లీ ఎర్రకోటలో జరిగిన అజాద్ హింద్ సైనికనాయకుల కోర్టువిచారణలకు భారత ప్రజాహృదయం కల్లోలంచెందింది, తత్ఫలితంగా దేశంలో వెల్లివిరిసిన వైతన్యం, ఆందోళన, నిరసన ప్రదర్శనలు, తిరుగుబాట్లు పరోక్షంగా బ్రిటిష్‌పాలకులు ఇండియాను క్విట్ చేయుటకు దోహకరమైనవి. బహుశా ఆ కోపమే టైమ్సుపత్రిక ద్వేషాన్ని వెళ్ళగక్కవట్లుచేసి బోస్‌నుక్విస్లింగ్ (కీలుబొమ్మ)గా చిత్రింపించి యుండవచ్చునేమో? నేతాజీ, నాడు నేడు, ఇకముందెప్పుడూ భారతప్రజల ప్రియతమనాయకుడు. వారిత్యాగం, వారిసాహసం, వారి దేశభక్తి యువలోకానికిపరమాదర్శాలు. తనదేశాన్ని నాజీలకు దాసోహంచేసి దేశద్రోహానికి తలపడిన ఫాసిస్టు నార్వేజియన్ నేవానితో బోస్‌ను పోల్చడం అపచారం, అన్యాయం.

## గోవావివాదం

పోర్చుగల్ విదేశాంగమంత్రి కున్హాతో డల్లెస్ కలిసి, గోవా పోర్చుగీస్ రాష్ట్రమని సంయుక్త ప్రకటనచేయడం, తదుపరి పత్రికా ప్రతినిధులకు గోవా సమస్యపై తన అభిప్రాయాలను వివరిస్తూ సమర్థించుకోవడంచూస్తే, గోవా వివాదంలో అమెరికా తాటస్థ్యం కేవలం మోసమని విశదమౌతున్నది. పరోక్షంగా పోర్చుగల్ వలస విధానాన్ని సమర్థిస్తూ, భారత ప్రజాహృదయాన్ని గాయపరిచి, దానిని కప్పిపుచ్చుకోసేందుకు, అమెరికాతో తిరుగులాటకు భారతీయులకు ఇష్టం లేదని ఆలోచించేయడం ఆశ్చర్యకరమైన విషయం.

డల్లెస్ ధోరణి ఇండియా అమెరికా సత్సంబంధాలను చెరగొట్టేదిగా వున్నది. అమెరికా, పశ్చిమ రాజ్యాలనుండి ఇండియాను వేరుచేయుటకు రష్యన్ నాయకులు ప్రయత్నిస్తున్నారని ఒకవైపు నిందిస్తూ, డల్లెస్ ఇండియాపట్ల అమిత్రత్వ వైఖరి నవలంభించడం శోచనీయం. గోవాపై డల్లెస్ ప్రకటన ప్రమాదకరమైన రాజ్యాంగ విషయాల తప్పిదం అనుకుంటే, బుద్ధిహీనత అనవలసి వచ్చినందుకు విచారం కలుగుతూంది. ఒకవైపు ఘోరం తప్పిదంచేసి పోర్చుగల్‌ను వుసికొల్పుతూ, మరొకవైపు వివాదాలను శాంతియుతంగా సమాలోచనలద్వారా పరిష్కరించుకోమని సెహూర్రు డల్లెస్ సలహాయివ్వడం, గాయంపై కారం జల్లిన విధంగాలేదా!

## కాశ్మీరు సమస్య

కాశ్మీరు ఇండియాలో భాగమేనని, కాశ్మీర్ విలీనీకరణగురించి ప్రజానిర్ణయం జరిగిందని సోవియట్ కమ్యూనిస్టు నాయకుడు క్రుశ్చేవ్ చేసిన ప్రకటనకు ధన్యవాదాలు. కాశ్మీరునుగురించి సోవియట్ నాయకుల అభిప్రాయాలు సముచితమైనవి, వాస్తవికమైనవి. కాని విదేశరాజ్యాల ప్రతినిధులు కాశ్మీరును దర్శించి, అచ్చటి వాస్తవిక పరిస్థితులను అవగాహనచేసికోవడం పాకిస్తాన్ ప్రభుత్వానికి బాధాకరమైనవిషయం. సోవియట్ నాయకుల కాశ్మీర్ సందర్శనానికి నిరసనతెలిపి పాకిస్తాన్ పాలకులు వెలితిపడదంకంటే, కాశ్మీర్ విషయములో ఇండియాపై అభూతకల్పనల జేసేబదులు కాశ్మీరునుగురించి ఇండియా, పాకిస్తానుల వైఖరులలో ఎవరిది న్యాయమైనదో, సమంజసమైనదో లోకానికి వెల్లడించాలంటే, పాకిస్తాన్ ఆక్రమిత ఆజాద్ కాశ్మీరు ప్రాంతానికి సోవియట్ నాయకులను ఆహ్వానించియుంటే నిజపరిస్థితి బయల్పడి యుండేదికదా!

కాశ్మీరు వివాదం భద్రతా సమితిలో వున్నందున సమితి సభ్యురాలైన రష్యా కాశ్మీరునుగురించి ప్రస్తావించడం విడ్డూరంగాలేదా యని అనవచ్చు. అదే సమితి సభ్యురాలైన అమెరికానుండి, మిత్రరాజ్యసమితి తీర్మానానికి భిన్నంగా, పాకిస్తాన్, ఆయుధ సహాయం పొందడంఎట్లా సమంజసం కాకలదు? కామన్‌వెల్తులో వున్నాముకాబట్టి పోక్యం కలిగించుకోమని బ్రిటన్‌ను పాకిస్తాన్ కోరలేదా? క్రుశ్చేవ్ మాటల్లోని వాస్తవాన్ని గుర్తించక, పాక్ నాయకులు ఆక్రోశాన్ని వెళ్ళగక్కితే లాభంలేదు. కఠినప్రవచనం వల్ల ఎముకలు విరుగవు కాని, ఆయుధాలు తలలు పగులగొట్టుతాయనే సామెతను పాక్ నాయకులు జ్ఞప్తికి తెచ్చుకోవడం విజ్ఞత కాగలదు.

## అనుచితం

విదేశ రాజ్యాధిపతులు మన దేశాన్ని సందర్శించుటకు వచ్చినప్పుడు వారి సత్కారం కోసం అయ్యేఖర్చుకు ప్రభుత్వంప్రవేశపెట్టిన



క్లెమెంట్ అట్లీ

రు. 20 లక్షల 80 వేల సప్లిమెంటరీ గ్రాంటును అవకాశంగా తీసుకొని హిందూమహాసభ నాయకుడు శ్రీ యన్. సి. చటర్జీ, ప్ర. సో. పార్టీ సభ్యుడు హెచ్. వి. కామత్‌లు సోవియట్ నాయకులనుగురించి అమర్యాదగా మాట్లాడడం విచారకరమైన విషయం. కామత్, చటర్జీలవంటి నాగాదింబరులు పార్లమెంటులో ఏలాగూ గలభా చేసే

—తరువ 6 పేజీలో

# నీడలు - జాడలు

—విశ్వామిత్ర—

ఒక రాజకీయశత్రువుయొక్క అధిష్టానవర్గం గురించి చక్కగా గ్రహించడం అత్యంత అవసరమైనవిషయం. ఇదే కమ్యూనిస్టుల గురించి వాస్తవిక విషయాలు తెలియజేయడానికి ప్రోద్బలం కలిగిస్తున్నది.


భారత జాతీయోద్యమం ఐడియలిజంతో కొట్టుకపోయ్యేకాలంలో కమ్యూనిజం యిండియాకు దిగుమతి అయింది. ఇక్కడ అదికొంతకాలం జాతీయ వాదాన్ని బలపరచేదిగాను, మరికొంతకాలం వ్యతిరేకించేదిగాను వున్నవిషయం అందరెరిగినదే. కమ్యూనిజం, సిద్ధాంతరీత్యా, శాస్త్రీయ ప్రయోజనాలు, బలంపై ఆధారపడే సిద్ధాంతం (Creed) అయినా, అది ఇండియాలో ప్రవేశించిననాటినుండి యిప్పటివరకు ప్రధానంగా విద్యావంతుల (ఇంటలెక్చువల్స్) లోనే పరిమితమైంది. ఇండియాలో కమ్యూనిస్టు సిద్ధాంతాలవైపు విద్యావంతుల ఉత్సాహపూరిత వాతావరణం మొన్నటిదాకా చాలా చక్కగావుంది.

సోవియట్ నాయకులు నికోలాయ్ బుల్గానిన్, నికటాక్రుశ్చేవ్‌ల ఇండియా సందర్శన ఫలితంగా కమ్యూనిస్టుల, వారి విధానాల, వారి సిద్ధాంతంపట్ల పూర్వమున్న వ్యతిరేకభావం సమసిపోవడం కనుపిస్తున్నది. మన దేశంలో కమ్యూనిస్టుపార్టీకి ప్రజలలో వున్న పలుకుబడికంటె ఎన్నోరెట్లు మించి కమ్యూనిస్టు ఆశయాల ప్రభావం పెరుగుతూవుంది. ఇది ప్రమాదకరమైన ధోరణి.

ఈ అభిప్రాయాన్నే ఇండియాలో గొప్ప

—తరువ 5 పేజీలో


నెల్లూరు మణిటాకీసులో



జమీన్ రైతు

16—12—55 శుక్రవారం

# నెల్లూరు ముచ్చట్లు

## రాజకీయ బాధితుల కడగండ్లు

## అభివృద్ధి పనులు

## నేత్రచికిత్సా నిపుణులు డా॥ మోడిగారిరాక

## గ్రహణస్నానం యిద్దర్ని మ్రింగినది

# ఘాలీ సుబ్బరామయ్యకు 2 ఏండ్లు శిక్ష ఖాయం!

"ఈ ప్రవృత్తిగల వ్యక్తి వుండడం సంఘానికి గొప్ప ప్రమాదం. కావున ఇతను కఠినశిక్షకు పాత్రుడు. ఇక నికి క్రిందికోర్టులో విధించబడిన శిక్ష సమంజసమే. … — సెషన్సుజడ్జి.

## విశ్వవిజ్ఞాన మహోత్సవాలు

## అవి - ఇవి

## డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు



3 తేది, ఆంధ్ర విశ్వవిద్యాలయం యిచ్చిన డాక్టర్ ఆఫ్ లిటరేచర్ గౌరవపదాన్ని గవర్నరు త్రివేదినుండి స్వీకరిస్తున్న శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు.

## ఆంధ్ర భావతరంగాలు

( 1 పేజీనుండి )

## నెల్లూరు బజారు

12 నుండి 16 వరకు …

| | | |
|---|---|---|
| | 1.4 | 280-0-0 |
| … 24 | ,, | 280-0-0 |
| … | రు 20… | 210-0-0 |
| రాగులు | ,, | 280-0-0 |
| కొర్రలు | ,, | 360-0-0 |
| … | | 36-8-0 |

# సముద్రంలో యిద్దరు యువకుల దుర్మరణం

## సోమశిల ప్రాజెక్టు

— మా రాజకీయ పరిశీలకుడు.

## నీడలు — జాడలు

( 3 పేజీ తరువాయి )

డిసెంబరు 2…

౼ క్రైస్తవులకు గొప్ప సురం ౼

ఆ సుదినము శోభాయమానంగా నవ్యమైనటి నూతన వస్త్రములు ధరించవలె

కార్యసిద్ధికొరకు మా అభిమానుల శ్రేయం మేము ఎంతో శ్రమపడి అన్ని ప్రదేశములనుండి యెరికిరి యెన్నికరమైన వస్త్రములు తెచ్చి

మీ రాకకెదురు చూచుచున్నాము

క్లాత్ ప్యాలస్

ట్రంకురోడ్డు — నెల్లూరు

మా నాగలి [మార్కు] మార్కు

చిల్లీ మిక్చర్

యీ వారములోనే అమ్మకమునకు విడుదలచేశాము

నత్రజని : 10.3%

ఫాస్ఫారసు : 11.6%

పొటాష్ : 3.7%

యీ పాళ్లతో శాస్త్రయుక్తముగ తయారుచేయబడిన మా చిల్లీ మిక్చర్లువాడి మిరప పంటను అధికంచేయండి.

… మా స్వంత డిపోలలో దొరకును.

ఆంధ్ర బోనమీల్ ఫెర్టిలైజర్ కంపెనీ,

4/91 … (…)

నెల్లూరు

టెలిఫోన్ : 67

శ్రీ వెంకటేశ్వరా యాత్రా స్పెషల్ - తిరుపతి

… 16—2—56 తేదీ తిరుపతి నుండి స్పెషల్ బయలుదేరును.

(1) …

(2) …

(3) …

పూర్తి వివరములకు:— … - ఏ. యస్. రెడ్డి.

శ్రీ వెంకటేశ్వరా యాత్రా స్పెషల్, 38 …, - తిరుపతి (…)

నెల్లూరు బ్రాంచి:— పామరాజు నరసింహరావు బ్రాంచి …

13/85 … — నెల్లూరు.

ఎదురుచూడండి! త్వరలో వెలువడనున్నది!!

:: భారత్ డెయిలీ క్రాస్వర్డ్స్ ::

21—12—55 తేదీనుండి వెలువడును

ప్రతి దినము బహుమతులు

రూ. 500 లు

ఆయా దినము బహుమతులను మరుసటి దినమే పంచబడుచున్నది

అన్నిచోట్ల కలెక్టర్లు - డిపాజిటెంట్లు కావలెను.

వివరములకు:— భారత్ డెయిలీ క్రాస్వర్డ్స్.

"…" - … - నెల్లూరు

క్రిస్టమస్‌రోజు—

మన్మథునిముందు రతీదేవి

—అలంకారానికి

జపాన్ అబూదయ సిల్కు

జపాన్ ఛేర్మేన్ క్రేప్

జపాన్ ఎంబోజ్ ప్రింట్

జపాన్ పెరల్ క్రేప్

లక్ష్మీ స్టోర్సు

చిన్నబజారు — నెల్లూరు.

